మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను


నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :90 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 27-08-2024 పేజీలు :4 వెల : 2రూ

## ఆంధ్ర, తెలంగాణకు కేంద్రం శుభవార్త



నమస్తే హైదరాబాద్ : ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు గుడ్‌న్యూస్ రానుంది. కేంద్ర ప్రభుత్వం రూ. 25 వేల కోట్లతో 12 పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయనుంది. ఈ పార్కులు ఏర్పాటు కానున్న రాష్ట్రాల జాబితాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఉన్నాయి. ఈ భారీ ప్యాకేజీని కేంద్ర కేబినెట్ త్వరలోనే త్వరలో ఆమోదించనున్నట్టు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు బీహార్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, కేరళ, ఇతర ప్రాంతాల్లో కొత్తగా ఈ పారిశ్రామిక పార్కులను కేంద్రం ఏర్పాటు చేయబోతోంది. కేబినెట్ తీసుకోనున్న ఈ నిర్ణయంతో రాష్ట్రాల్లో పారిశ్రామిక వృద్ధి, ఆర్థిక పురోగతిని గణనీయంగా పెంచుతుందని కేంద్రం యోచిస్తోంది. ఈ వారంలోనే కేబినెట్ ఆమోదం పొందే అవకాశం ఉందని సమాచారం.సుమారు రూ. 25,000 కోట్ల ఖర్చు చేయడానికి కేంద్ర మంత్రి వర్గం ఆమోదించనున్నట్లు కేంద్ర ఆర్థికశాఖ అధికారులు తెలిపారు. ఈ కొత్త ప్రాజెక్టులు రూ. 1.5 ట్రిలియన్ పెట్టుబడులను ఆకర్షించగలవని కేంద్రం భావిస్తోంది. ఈ ప్రణాళికలో భాగంగా గృహ, వాణిజ్య ప్రాంతాలతో కూడిన సగటు పారిశ్రామిక నగరాలు విదేశీ పెట్టుబడులను ఆకర్షించగలవని విశ్వసిస్తోంది. ఈ పారిశ్రామిక పార్కుల ద్వారా దేశీయంగా తయారీని పెంచడం, ఉపాధిని సృష్టించడం సాధ్యమని కేంద్ర ఆర్థికశాఖ అధికారులు చెబుతున్నారు.


## సీఎం రేవంత్ జైలుకు వెళ్లే ప్రమాదం..

### నారాయణ హాట్ కామెంట్స్



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, ఆగస్టు 26: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సీపీఐ నేత నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. బడా బాబుల ఒత్తిడితో సీఎం రేవంత్ రెడ్డి జైలుకు వెళ్ళే ప్రమాదముందంటూ వ్యాఖ్యలు చేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆయన జన్మస్థలం జైళ్లను బాగుచేయాలన్నారు. హైడ్రాతో బడా బాబులు అయినా జైలుకు వెళ్ళాల్సి వస్తుందని... లేదా వాళ్ల ఒత్తిడితో రేవంత్ రెడ్డి అయినా జైలుకు వెళ్లే ప్రమాదముందని అన్నారు.రేవంత్ రెడ్డి పులి మీద సవారీ చేస్తున్నారని.. మధ్యలో ఆపేస్తే పులి తినేస్తుందని అన్నారు. అప్పులు ఎగ్గొట్టిన వాళ్ళలో ఒక్క విజయ్ మాల్యా తప్ప మిగితా అందరూ గుజరాత్ వాళ్లే అని అన్నారు. ప్రధాని మోదీ దయాదాక్షిణ్యాల వల్ల అదానీ పెరిగారన్నారు. ఆయన సొంతంగా ఎదగలేదన్నారు. సెబీ కూడా అదానీకి దాసోహం అయ్యిందన్నారు. కర్ణాటక సీఎం సిద్దరామయ్యను విచారణ చేయవచ్చని ఆ రాష్ట్ర గవర్నర్ చెప్పారన్నారు. గవర్నర్ కేంద్రానికి రాష్ట్రానికి మధ్య ఒక బ్రోకర్ అంటూ వ్యాఖ్యలు చేశారు.

## హైదరాబాద్ 'కిమ్స్'లో కాంగ్రెస్ ఎంపీ వసంత్ చవాన్ కన్నుమూత..



నమస్తే హైదరాబాద్ : నాందేడ్, ఆగస్టు 26: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, నాందేడ్ ఎంపీ వసంత్ చవాన్ (70) అనారోగ్యంతో కన్నుమూశారు. గత కొంతకాలంగా మూత్రపిండాల సమస్యతో బాధపడుతున్న ఆయన ఆగస్టు 13న శ్వాస సంబంధిత సమస్యతో నాందేడ్‌లోని ఓ దవాఖానలో చేరారు. అయితే మెరుగైన చికిత్స కోసం ఇటీవల ఆయనను హైదరాబాద్‌కు వాయుమార్గంలో తరలించారు. దీంతో కొన్ని రోజులుగా ఆయన హైదరాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆరోగ్యం విషమించి సోమవారం ఉదయం 4 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారు. ఈ మేరకు ఎంపీ వసంత్ చవాన్ మృతి చెందిన విషయాన్ని మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సోమవారం ధృవీకరించింది. ఆయన అంత్యక్రియలు నాందేడ్‌లో నిర్వహించనున్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలోనున్న కిమ్స్ వైద్యబృందం ఎంత ప్రయత్నించినప్పటికీ, ఆయనను కాపాడలేకపోయారని తన ప్రకటనలో తెల్పింది.ఆయన హైపోక్సిక్ ఇస్కీమిక్ ఎన్సెఫలోపతితో సహా పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. మెదడుకు ఆక్సిజన్ అందకపోవడంతో రక్త ప్రవాహం తగ్గడం వల్ల సంభవించే వ్యాధి ఇది. ఒక రకంగా చెప్పాలంటే మెదడు పనిచేయకపోవడం లాంటిది. అలాగే శ్వాసకోశ వైఫల్యం, మూత్రపిండ వ్యాధి కారణంగా చవాన్‌కు గుండె ఆగిపోయిందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఆయనను వెంటిలేటర్‌పై ఉంచి మల్టీడిసిప్లినరీ వైద్యుల బృందం చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకపోయిందని వెల్లడించింది. ఆయన మృతి పట్ల మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు నానా పటోలే సంతాపం వ్యక్తం చేశారు.

## 'హైడ్రా'కు పెరుగుతున్న ఎమ్మెల్యేల మద్దతు..



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: హైడ్రాకు రోజురోజుకూ మద్దతు పెరుగుతోంది. అటు పొలిటికల్‌గా.. ఇటు సామాన్యుల నుంచి మద్దతు పెద్ద ఎత్తున వస్తోంది. ముఖ్యంగా ఎన్ కన్వెన్షన్ కూల్చివేత హైడ్రాకు కావల్సినంత మద్దతును కూడగట్టింది. అన్ని వర్గాల ప్రజలు దీనిపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. హైడ్రాపై సొంత పార్టీలో ఇబ్బందులు వస్తాయని తొలుత సీఎం రేవంత్ రెడ్డి భావించారు. కానీ ఎమ్మెల్యేలంతా రేవంత్ నిర్ణయానికి మద్దతు పలుకుతున్నారు. హైడ్రా లాంటి వ్యవస్థను రాష్ట్రమంతటా విస్తారించాలని రేవంత్‌కి ఎమ్మెల్యేలు విజ్ఞప్తి చేస్తున్నారు. హైడ్రాపై అభినందనలు తెలుపుతూ రేవంత్‌కి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, విప్ అడ్లూరి లక్ష్మణ్‌లు లేఖ రాశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో హైడ్రా తరహా వ్యవస్థ కోసం సీఎం రేవంత్‌కి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లేఖ రాశారు.వేములవాడ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు ఎఫ్‌టీఎల్ పరిధిలో గెస్ట్ హౌజ్ కట్టాడని ఆది శ్రీనివాస్ లేఖలో పేర్కొన్నారు. హైడ్రాను తమ నియోజకవర్గంలో కూడా విస్తరించాలని సీఎం రేవంత్ రెడ్డికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రిక్వెస్ట్ చేశారు. నకిరేకల్ నియోజకవర్గంలో కూడా ఆక్రమణకు గురైన భూములను కాపాడాలని వేముల వీరేశం లేఖ రాశారు. ఆలేరు నియోజకవర్గంలో ఆక్రమణకు గురైన భూములు, అక్రమ కట్టడాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని సీఎంకి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య లేఖ రాశారు. తమ నియోజకవర్గంలో హైడ్రా లాంటి వ్యవస్థను తీసుకు రావాలని మానుకొండూర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్యే కాలే యాదయ్య, తదితరులు రేవంత్‌కి లేఖ రాశారు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జ్ఞాన సుందర్ నేడు గాంధీ భవన్‌లో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి హైట్ కొలవగలరేమో కానీ ఆయన ఆత్మవిశ్వాసాన్ని కొలవలేరని కొనియాడారు.

2లో

## కవిత బెయిల్ పిటిషన్‌పై నేడు విచారణ..!



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్ : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరెస్టు అయిన కవిత.. ప్రస్తుతం తీహార్ జైల్లో ఉంటున్న సంగతి తెలిసిందే. ఆమె ఇటీవలే తీవ్ర అస్వస్థతకు గురికాగా, ఢిల్లీ ఎయిమ్స్‌కు తరలించి చికిత్స అందించారు. అనంతరం తిరిగి జైలుకు తీసుకొచ్చారు. ఎమ్మెల్సీ కవిత మార్చి 15వ తేదీ నుంచి తీహార్ జైల్లో ఉంటున్నారు. కవిత తరఫున ప్రముఖ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించనున్నారు.

2లో

## ఆ స్కూల్ మాత్రం కూల్చకండి..



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: హైడ్రాపై మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. బండ్లగూడలో గల ఫాతిమా ఓవైసీ కాలేజీని హైడ్రా కూల్చివేస్తుందనే వార్తలపై స్పందించారు. చెరువు కబ్జా చేసి ఓవైసీ బ్రదర్స్ స్కూల్ నిర్మించారని హైడ్రాకు ఫిర్యాదులు వచ్చాయి. ఆ క్రమంలో అక్బరుద్దీన్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'కావాలంటే నాపై మళ్లీ బుల్లెట్ల వర్షం కురిపించండి. ఆ స్కూల్ కూల్చకండి. పేదలకు ఉచిత విద్య అందించేందుకు 12 బిల్డింగులు నిర్మించా. వీటిని కావాలని కొందరు తప్పుగా చూపిస్తున్నారు. గతంలో నాపై కాల్పులు జరిగాయి. కావాలంటే మళ్లీ బుల్లెట్ల వర్షం కురిపించండి.కత్తులతో దాడి చేయండి. పేదల విద్యాభివృద్ధి కృషికి అడ్డుపడకండి అని' అక్బరుద్దీన్ సూచించారు. హైదరాబాద్ పరిసరాల్లో ఇతరులు కబ్జా చేసిన భూముల గురించి ఫిర్యాదులు వస్తున్నాయి. ప్రతిపక్ష నేతలు కూడా ఇదే అంశాన్ని ప్రస్తావిస్తున్నారు. సీఎం రేవంత్.. మీకు దమ్ముంటే ఆ నిర్మాణాలు కూల్చివేయాలని ఓపెన్ ఛాలెంజ్ చేస్తున్నారు. పాతబస్తీలో చెరువులు కబ్జాకు గురయ్యాయని బీజేఎల్పీ నేత మహేశ్వరరెడ్డి గుర్తుచేశారు. ఆ కబ్జాలు తొలగించే దమ్ము సీఎం రేవంత్ రెడ్డికి

2లో

## కాంగ్రెస్ అంటేనే మొండి చెయ్యి: కేటీఆర్..



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: రైతు రుణమాఫీ అంశంలో బీఆర్ఎస్ నేతల ఆరోపణలు ఆగడం లేదు. పూర్తి రుణ మాఫీ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు చెప్తున్నారు. కానీ రుణమాఫీ ఓ బోగస్ అంటూ ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతలు కేటీఆర్ హరీశ్ రావు ఇప్పటికే ఈ పథకంపై అనేక విమర్శలు చేశారు. ఇంకా రైతులకు పూర్తిగా మాఫీ చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతుల ఖాతాల్లో నగదు వేసినట్లు గొప్పలు చెప్పుకుంటుందని మండిపడుతున్నారు. తాజాగా రుణమాఫీ అంశంపై కేటీఆర్ మరోసారి స్పందించారు.

## 'హైడ్రా'కు పెరుగుతున్న ఎమ్మెల్యేల మద్దతు..

పేదవాడిని కొట్టడం తప్పా, పెద్ద వాళ్ళకి వ్యతిరేకంగా ఏ ప్రభుత్వం పోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎవరికీ భయపడకుండా ముందుకి పోతోందన్నారు. హైడ్రాకి ప్రజల మద్దతు ఉందన్నారు. తెలంగాణ అంతటా హైడ్రా లాంటి వ్యవస్థను విస్తరించాలని కోరారు. రేవంత్ ఆలోచనకి ప్రతిపక్షాల మైండ్ బ్లాంక్ అవుతోందన్నారు. గత ప్రభుత్వంలో అధికారులు బీఆర్ఎస్ నాయకులు చెప్పినట్టు విన్నారని.. అందుకే ఫేక్ పట్టాలు పొందగలిగారని జ్ఞాన సుందర్ పేర్కొన్నారు. అయితే నగరంలో హైడ్రా మాత్రం నాన్ స్టాప్‌గా కూల్చివేతలు నిర్వహిస్తోంది. శేర్లింగంపల్లి మండలం రాయదుర్గంలో ప్రభుత్వ భూముల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తోంది. రాయదుర్గం సర్వేనెంబర్ 72లో ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు వెలిశాయి. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేతలు చేపట్టారు. భారీగా పోలీసుల మోహరించారు. కూల్చివేతలను స్థానికులు అడ్డుకుంటున్నారు.

## కవిత బెయిల్ పిటిషన్‌పై రేపు విచారణ..!

దీంతో ఈసారి కవితకు బెయిల్ తప్పకుండా వస్తుందనే నమ్మకంతో బీఆర్ఎస్ నాయకత్వం ఉంది.కవిత మార్చిలో జైలుకు వెళ్లగా.. జూలై 16న తొలిసారి అస్వస్థతకు గురయ్యారు. అప్పుడు కవితను ఢిల్లీలోని దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. రెండు రోజుల తర్వాత 18న ఆమెను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టులో హాజరుపరచగా, తనకు ఎదురవుతున్న అనారోగ్య సమస్యలను జడ్జి కావేరి బవేజా దృష్టికి తీసుకెళ్లారు. కవిత విజ్ఞప్తి మేరకు ఢిల్లీ ఎయిమ్స్‌లో వైద్య పరీక్షలకు అనుమతి ఇచ్చారు. అప్పటి నుంచి ఆమె ఆరోగ్య పరిస్థితి పూర్తిగా మెరుగుపడలేదు. జైలు వైద్యులే ఆమెకు వైద్యం అందిస్తున్నారు.మళ్లీ ఆగస్టు 22న కవిత అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఢిల్లీ ఎయిమ్స్‌కు కవితను తరలించి.. ఆమె భర్త అనిల్ సమక్షంలో వైద్య పరీక్షలు చేశారు. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల సమయంలో తిరిగి జైలుకు తరలించారు. ఆమె సుమారు ఐదున్నర నెలల నుంచి జైలులోనే ఉన్నారు. జైలుకు వెళ్లిన తర్వాత ఆమె సుమారు 11 కేజీల బరువు తగ్గారు.

## ఆ స్కూల్ మాత్రం కూల్చకండి..

ఉందా అని అడిగారు. చెరువు కబ్జా చేసి ఓవైసీ కాలేజీ నిర్మించారని గుర్తుచేశారు. ఆ కాలేజీని కూలుస్తారా అని అడిగారు. మజ్లిస్ పార్టీతో కాంగ్రెస్ పార్టీ సఖ్యంగా ఉంటోంది. ఈ క్రమంలో ఓవైసీ కాలేజీని కూలగొడతారా అని మహేశ్వర రెడ్డి ఛాలెంజ్ చేశారు. మహేశ్వర రెడ్డి కామెంట్ చేశారో లేదో.. ఆ వెంటనే అక్బరుద్దీన్ ఓవైసీ స్పందించారు.దయచేసి ఆ స్కూల్ కూల్చొద్దు అని కోరారు. పేద విద్యార్థుల ఆ పాఠశాల వరం లాంటిదని కోరారు. కొందరు కావాలనే తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ వైరంతో తాము నిర్మించిన స్కూల్ కూల్చాలని కోరడం సరికాదు. వేలాది మంది విద్యాబుద్దులు నేర్చుకునే స్కూల్ నేలమట్టం అయితే వారి బంగారు భవిష్యత్ నాశనం అవుతుందని అభిప్రాయ పడ్డారు. కావాలంటే నన్ను టార్గెట్ చేయండి.. అవసరమైతే బుల్లెట్ల వర్షం కురిపించాలని అక్బరుద్దీన్ కోరారు.

## శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ డా.కడియం కావ్య.



నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధిహనుమకొండ, బాల సముద్రంలోని మల్లికాంబ మనో వికాస కేంద్రంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూ...మల్లికాంబ మనో వికాస కేంద్రంలోని చిన్నారులతో కలసి

కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఎన్ని అవాంతరాలు వచ్చినా, కష్టసుఖాలను సమభావం తో స్వీకరిస్తూ, అమూల్యమైన ఈ జీవితాన్ని పండుగగా మలుచుకోవాలనే సందేశాన్ని శ్రీకృష్ణ పరమాత్ముని జీవితం మనకు అందిస్తుందని తెలిపారు. ద్వాపర యుగం లో జన్మించిన శ్రీకృష్ణుని మహోన్నత వ్యక్తిత్వం, జీవన విధానం నేటికలియుగం లోనూ మనకు గొప్ప ప్రేరణనిస్తాయని తెలిపారు. శ్రీకృష్ణుడు ప్రవచించిన గీత కేవలం ఆధ్యాత్మిక బోధనలకు మాత్రమే పరిమితం కాదనీ, అదొక విజ్ఞాన భాండాగారమని పేర్కొన్నారు. అనంతరం కృష్ణుని, గోపికల వేషధారణలో అలరించిన చిన్నారులకు ఎంపీ డా.కడియం కావ్య మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ డి.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ ప్రో. పద్మ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన పాడి గేదే



నమస్తే హైదరాబాద్ : అనుమానాస్పద స్థితిలో పాడి గేదె మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బోయిని జహంగీర్ కు చెందిన పాడి గేదే అనుమానస్పందంగా మృతి చెందింది. లక్ష రూపాయల విలువ గల పాడి గేదే మృతి చెందడంతో నిరుపేద కుటుంబానికి చెందిన బోయిని జహంగీర్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.


## శ్రీశ్రీశ్రీ పోచమ్మతల్లి బోనాల వేడుకల్లో పాల్గొన్న.జంగా రాఘవరెడ్డి



నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి కాజీపేట 47వ డివిజన్ బాపూజీ నగర్ డీజిల్ కాలనీలో శ్రీశ్రీశ్రీపోచమ్మ తల్లి ఉత్సవాలలో భాగంగా పలు యూత్ సభ్యుల ఆధ్వర్యంలో వారు ఘనంగా ఏర్పాటు చేసిన తొట్టెబండి ఊరేగింపు, ఫలహారంబండి, పోతరాజుల రథయాత్రలో ముఖ్యఅతిథులుగా హాజరై కార్యక్రమాలను ప్రారంభోత్సవం చేసిన తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అమ్మవారికి మొక్కులు సమర్పిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు అదేవిధంగా వరంగల్ జిల్లాలోని ప్రజలు సుఖసంతోషాలతోటి, ఆయురారోగ్యాలతోటి, సకాలంలో వర్షాలు పడి రైతులకు పంటలు బాగా పండి వారు అభివృద్ధి చెందాలని అదేవిధంగా కార్మిక కర్షకులకు కూలీలకు అందరికీ కూడా చేతునిండా పనులు దొరకాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో 47 వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందేల విజయ్ మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్ గారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసర్ల నాగేష్ సత్యవరం మధుకర్ చిన్న నాగరాజు సాయిరాజ్ హేమంత్ వంశీ చింటూ విజయ్ గిరి ప్రవీణ్ మరియు కార్యకర్తలు జంగా అభిమానులు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

## దళిత ఎమ్మెల్యే మందుల సామేలు కు మంత్రి పదవి ఇవ్వాలి.

ఉద్యమకారుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 26 : దళిత ఎమ్మెల్యే తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి కాంక్షించే దీరుడు మందుల సామేలుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రి పదవిలో అవకాశం కల్పించాలని ఉద్యమకారుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన నిజం చెపుతాం న్యూస్ తో ప్రత్యేకంగా ముచ్చటిస్తూ, గడిచిన ఎనిమిది నెలల కాలంలో ముఖ్యమంత్రికి సన్నిహితంగా ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి కోసం పలుమార్లు ముఖ్యమంత్రిని కలవడం జరిగింది. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ సాధించిన తర్వాత అన్యోన్యంగా అసెంబ్లీ ఎన్నికల్లో 52,000 వేల మెజార్టీతో గెలుపొందినట్లు తెలిపారు. అనంతరం జరిగిన ఎంపీ ఎన్నికల్లో కూడా నియోజకవర్గంలోని మండలాలను కలియ తిరుగుతూ 68 వేల మెజార్టీ సాధించిన కు అవిరుల కృషి చేశాడని పేర్కొన్నారు. ఒక ప్రక్క తుంగతుర్తి నియోజకవర్గం మరొక ప్రక్క యాదాద్రి మండలాల అభ్యున్నతి కోసం మంత్రి పదవిలో చోటు కల్పించాలని కోరారు. మంత్రి పదవితో.. రానున్న రోజుల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో మోత్కూర్ డిగ్రీ కాలేజీ ,తుంగతుర్తి డిగ్రీ కాలేజీ, తుంగతుర్తి లోని రుద్రమ్మ చెరువు, మోత్కూరు తిరుమలగిరిలో బస్సు డిపోలు, రుద్రమ్మ చెరువును రిజర్వాయర్ గా మార్చే అవకాశంతో రైతులకు వరంగా మారుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా ముఖ్యమంత్రి మరో మారు ఆలోచన చేసి దళిత బాంధవుడు, ప్రజా సమస్యల కోసం అహర్నిశలు కృషి చేసే నాయకుడు ఎమ్మెల్యే మందుల సామేలుకు మంత్రి పదవి తప్పకుండా ఇవ్వాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి.. ఎస్ ఐ



(నమస్తే హైద్రాబాద్ తిరుమలగిరి) సైబర్ నేరగాళ్ల పట్ల నేటి యువతీ యువకులు అప్రమత్తంగా ఉండి వారి వలలో చిక్కుకొని మోసపోవద్దని తిరుమలగిరి ఎస్సై సురేష్ అన్నారు. సోమవారం నాడు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, ఆదేశాల మేరకు తిరుమలగిరి ఎస్సై సురేష్ కస్తూర్బా గాంధీ పాఠశాలలో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాభృందంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా ఏటీఎం కార్డ్ వివరాలు ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దన్నారు . సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని అన్నారు వ్యక్తిగత ఫోటోలను డిపిలుగాపెట్టుకోవద్దని .మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.. .అనంతరం పోలీసు కళబృందం వారు సాంస్కృతిక, పాటలతో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ఓ సుస్మిత, సునిత, పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ సైదులు, హోంగార్డ్ వెంకన్న కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ,చారి, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి తమ భూములు కబ్జా చేశారంటూ నీలిమ మెడికల్ కాలేజి వద్ద బాధితుల ఆందోళన



ఘట్కేసర్ జనవరి 26 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా పోచారం పోలీస్ స్టేషన్ పరిధిలో జనగామ ఎమ్మెల్యే బి.అర్.ఏస్ పార్టీ నాయకులు పల్ల రాజేశ్వర్ రెడ్డికి చెందిన నీలిమ మెడికల్ కాలేజి వద్ద తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది, జనగామ ఎమ్మెల్యే బి.అర్.ఏస్ పార్టీ నాయకులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలోని గాయత్రి ఎడ్యుకేషనల్ ట్రస్టు తమ భూములను కబ్జా చేశారనీ, తమకు న్యాయం చెయ్యాలంటూ బాధితులు ఆందోళనకు దిగారు, దీంతో పల్ల రాజేశ్వర్ రెడ్డి అనుచరులు, బాధితుల మధ్య పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోచారం పోలీసులు వచ్చి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు . వివరాల్లోకి వెళ్తే మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం వెంకటాపురం గ్రామం రెవెన్యూ సర్వే 796 లోని పదకొండు ఎకారాల ఇరవై (11.20) గుంటలలో ఏడు ఎకరాల ఇరవై (07.20) గుంటలు గాయత్రి ఎడ్యుకేషనల్ సొసైటీ పేరున రిజిస్ట్రేషన్ చేసుకున్నారనీ, మిగతా నాలుగు ఎకరాల తమ భూమిలో రాజేశ్వర్ రెడ్డి తన అనుచరులతో కలిసి, అధికార బలం ఉపయోగించి ఆక్రమించుకున్నారని, బాధితులు హయతనగర్ మండలం కుంట్లూర్ మాజీ సర్పంచ్ కళ్లెం ప్రభాకర్ రెడ్డి, తదితరులు వాపోయారు, అప్పటి బి.అర్.ఏస్ ప్రభుత్వాన్ని ఎంత వేడుకున్నా పల్ల రాజేశ్వర్ రెడ్డి కబ్జాల పై చర్యలు తీసుకోలేదని, కనీసం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అయిన పల్ల రాజేశ్వర్ రెడ్డి కబ్జాల పై చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు, కాగా పల్ల రాజేశ్వర్ రెడ్డి అనుచరులు మరియు బాధితులు గర్షణతో గాయపడ్డ వారు పోచారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు, ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం

# అభివృద్ధికి ఆమడ దూరంలో గొల్లగూడెం గ్రామం




నాగారం నమస్తే హైదరాబాద్:(ఆగస్టు 26 ) నాగారం మండల పరిధిలోని పేరబోయిన గూడెం గ్రామపంచాయతీలో గల గొల్లగూడెం (కంచుగాంట్ల గూడెం) కు అభివృద్ధి కరువైంది అని అక్కడి రోడ్లు చెప్పకనే చెపుతున్నాయి, గొల్లగూడెం గ్రామానికి వెళ్లడానికి దారి సరిగ్గా లేకపోవడంతో అదే గ్రామానికి చెందిన మన్నె వీరయ్య తన సొంత డబ్బులతో మొరం పోయించినారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ మా గొల్లగూడెం గ్రామం లొ సగం ఓట్లు జాజిరెడ్డిగూడెం మండలానికి సగం ఓట్లు నాగారం మండలానికి ఉండడం వలన మా గ్రామన్ని ఎవ్వరు పట్టించుకోవడం లేదు అని అన్నారు. రాజకీయ నాయకులు కేవలం ఎలక్షన్లప్పుడు మాత్రమే మా గ్రామానికి వొస్తరు తరువాత మమ్ముల్ని పట్టించుకునే నాథుడే లేదు అని,మా గ్రామం నుండి పిల్లలు బడికి పోవాలన్నా, ఆరోగ్యం బాగాలేకపోతే వైద్యం కోసం ఆసుపత్రి కి వెళ్లాలన్న చాలా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో వర్ధమానుకోట నుండి మా ఊరు మీదుగా జాజిరెడ్డిగూడెం వరకు రోడ్ మంజూరు అయిందని శంకు కుస్థాపన చేసినారు కానీ ఇప్పటి వరకు రోడ్ పనులు మొదలు కాలేదని, ప్రస్తుత పాలకులు అయినా మాకు రోడ్ వేయించాలని వారు కోరినారు. ఈ కార్యక్రమంలో పెరబోయిన నాగరాజు, రామ్మల్లు,నరేష్ తదితరు పాల్గొన్నారు.

# మియాపూర్ లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు....



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : మియాపూర్ ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పాల్గొని శ్రీ కృష్ణ పరమాత్ముడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ గారు మాట్లాడుతూ దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం ఈ భూమి మీద అవతరించిన అవతార పురుషుడు శ్రీ కృష్ణ భగవానుడి జన్మదినం సందర్భంగా ప్రజలందరికీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఇస్కాన్ సేవలు ఆమోఘం అని, హరే రామ హరే కృష్ణ సంస్థ వారు సమాజ హితం ఆసుపత్రులకు వచ్చే పేద రోగులకు, ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థులకు,పేదవారికి ఉచిత అన్నదానం చేస్తున్నారని , అపన్నుల ఆకలి తీర్చే గొప్ప దాయగుణం గల సంస్థ అని , యువత కు బంగారు భవిష్యత్తు ఇవ్వాలని సంకల్పంతో డ్రగ్స్ రహిత సమాజం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే గాంధీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగాధర్, మోహన్ ముదిరాజు, నాయి నేనీ చంద్రకాంత్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,మాధవరం గోపాల్ రావు, దేవేందర్ రెడ్డి భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే మందుల సామేల్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 26: తుంగతుర్తి మండల పరిధిలోని సూర్య నాయక్ తండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లకావత్ యాదగిరి తల్లి లకావత్ అచ్చమ్మ అనారోగ్యంతో మరణించగా సోమవారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలమాలవేసి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డీసీఎంఎస్ మరియు తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ పీటర్స్ శాంతినికేతన్ స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



ఘట్కేసర్ ఆగస్టు 26 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్ పరిధిలో ఉన్న ఇస్మాయిల్ ఖాన్ గూడలోని సెయింట్ పీటర్స్ శాంతినికేతన్ ఉన్నత పాఠశాలలో డైరెక్టర్ పూజా కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో, చైర్మన్ జోజి రెడ్డి సారధ్యంలో, శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థుల చేత వివిధ రకాల వేశదారణలతో కన్నుల విందుగా, అందరినీ ఆకట్టుకునే విధంగా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజ కిరణ్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి పండగలకు పిల్లలతోటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని. కృష్ణాష్టుని జన్మ మరియు జన్మాష్టమి గురించి పిల్లలకు అవగాహన కలిగించే విధంగా, పిల్లలకు చదువుతోపాటు, సాంస్కృతి కార్యక్రమాల్లో మరియు ఆటపాటలతో, పిల్లల మనసుకు ఆలాదకరంగా ఉండేవిధంగా, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ సుగంధిని తో పాటు తరగతుల ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.


# షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని రైతుల ఆందోళన



నాగారం,నమస్తే హైదరాబాద్ :(ఆగష్టు 26) రైతుల రుణమాఫీ 2018 కటాఫ్ డేట్ అనే షరతులు లేకుండా రైతులకు నాటి నుండి నేటి వరకు రుణమాఫీ చేయాలని రైతులు బ్యాంకుల ముందు ఆందోళన చెందుతున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణమాఫీ విషయంలో 2018 కటాఫ్ డేట్ పెట్టి ఈలోపు తీసుకున్న రైతులకే, తీసుకున్న రుణానికి వడ్డీలు కట్టిన రైతులకే రుణమాఫీ చేయడం జరుగుతుంది. 2018 కన్న ముందు కూడా రైతులు బ్యాంకుల నుండి లోన్లు తీసుకోవడం జరిగింది. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుల రుణమాఫీ కొంతమందికే పరిమితం చేసి కొంత మంది రైతుల రుణమాఫీని విస్మరించినారు. అందుకు విసిగిపోయిన రైతాంగం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పూర్తిగా నమ్ముకుంటే కటాఫ్ డేట్ ల పేరుతో చాలామంది రైతులకు నిరాశే మిగిలిందని వాపోతున్నారు. అందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కటాఫ్ డేట్ అనే షరతు తీసివేసి నాటి నుండి నేటి వరకు రైతులకు ఉన్న రుణాన్ని మాఫీ చేయాలని పలువురు రైతులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కోరుతున్నారు. ఈరైతుల మొరను మండలాలలో ఉన్న వ్యవసాయాధికారులు, ముఖ్యమంత్రికి మరియు వ్యవసాయశాఖ మంత్రికి, మరియు కలెక్టర్ కు సిఫారసు చేయవలసిందిగా పరువు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఘనంగా బోనాల ఉత్సవాలు..

## పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీక హొ బోనాల పర్వదినం సందర్భంగా భారతి నగర్ డివిజన్ పరిధిలోని హొ ఏంఐజి హొకాలనీలోని హొశ్రీ శ్రీ శ్రీ పోచమ్మ వారి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హొమోహన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల ఉత్సవాలు జరిగాయి. ఈ ఉత్సవాలకు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు హొమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీక హొబోనాల పర్వదినం సందర్భంగా ప్రజలందరికి బోనాల పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అమ్మ వారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకొన్నానని హొ ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. బోనాలు అంగరంగ వైభవంగా జరుపుకునేల హొహొబోనాలుహొనిర్వహించుకొనేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరుచేయడం పట్ల ముఖ్యమంత్రి హొరేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు హొతెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ హొ మోహన్ గౌడ్, రవీందర్ రావు, నాగమణి , కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథ్ రెడ్డి, మిరియాల రాఘవరావు, మంత్రి ప్రగడ సత్యనారాయణ, యాదగిరి గౌడ్, శ్రీనివాస రాజు, శ్రీనివాస్ నాయక్, నరేందర్ బల్లా, కార్యకర్తలు హొభక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవు

## మడికొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్



నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి రౌడీ షీటర్లు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు మడికొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్. ఈ సందర్భంగా సోమవారం మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న 13 మంది రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు.. కుటుంబ విషయాలలో భూతగాదాలలో తల దూర్చరాదని, మంచి ప్రవర్తనతో జీవించాలన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా, హింసకు గురిచేసినా తక్షణ చర్యలు తీసుకుని పీడీ యాక్ట్ నమోదు చేస్తామన్నారు. రౌడీషీటర్ గా పేరొందిన వారిపై నిరంతరం నిఘా పెడతారని,ఏ చిన్న తప్పు చేసినా ఊరుకోమని, మారకపోతే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు సీఐ పుల్యాల కిషన్ అన్నారు . ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ దివ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన మేయర్



బోడుప్పల్ (నమస్తే హైదరాబాద్) : శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17 వ డివిజన్ లో ని శ్రీ కృష్ణ దేవాలయాన్ని మేయర్ తోటకూర అజయ్ యాదవ్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు

# సినిమా



## రవితేజ పక్కన లవర్‌గా, వదిన నటించిన స్టార్ హీరోయిన్ ఎవరో తెలుసా.?



మాస్ మహారాజ రవితేజ వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నారు. హిట్లు ఫ్లాప్స్ తో సంబంధం లేకుండా వరుసగా సినిమాలను లైనప్ చేస్తున్నారు రవితేజ. రీసెంట్ గా మిస్టర్ బచ్చన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు రవితేజ ఈ సినిమా కూడా నిరాశపరిచింది. సాలిడ్ హిట్ కోసం రవితేజ చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం రవితేజ ఆర్టీ 75 చేస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ లో గాయం కావడంతో ప్రస్తుతం రెస్ట్ తీసుకుంటున్నాడు రవితేజ. ఇదిలా ఉంటే రవితేజతో హీరోయిన్ గా , వదినగా నటించింది ఓ ముద్దుగుమ్మ . ఆమె ఎవరో తెలుసా.? ఆమె ఓల్డ్ హీరోయిన్ కూడా కాదు, లేటెస్ట్ సెన్సేషన్ బ్యూటీనే.. ఆమె ఎవరో చెప్పుకోండి చూద్దాం.!అవును ఓ యంగ్ హీరోయిన్ రవితేజకు హీరోయిన్ గా వదినగా నటించింది. ఆమె ఎవరో కాదు అందాల భామ శ్రుతిహాసన్. రవితేజ శ్రుతిహాసన్ ది హిట్ కాంబినేషన్. ఈ ఇద్దరూ కలిసి రెండు సూపర్ హిట్ సినిమాల్లో నటించారు. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో వచ్చిన బలుపు సినిమాలో ఈ ఇద్దరూ నటించారు. ఈ సినిమా సూపర్ హిట్ అయ్యింది. ఆతర్వాత క్రాక్ అనే సినిమాలో చేశారు. క్రాక్ సినిమా కూడా సూపర్ హిట్ గా నిలిచింది. క్రాక్ సినిమాలో రవితేజ పోలీసు ఆఫీసర్ గా నటించి మెప్పించారు.ఇక పోతే రవితేజకు వదిన శ్రుతిహాసన్ నటించిన సినిమా ఎదో తెలుసా.? ఆ సినిమానే వాల్తేరు వీరయ్య. ఈసినిమాలో చిరంజీవి హీరోగా నటించారు. వాల్తేరు వీరయ్య సినిమాలో చిరు తమ్ముడిగా రవితేజ నటించారు. కాగా ఈసినిమాలో చిరుకి జోడీగా శ్రుతిహాసన్ నటించింది. దాంతో టెక్నీకల్ గా శ్రుతిహాసన్ రవితేజకు వదిన అయ్యింది. ఇలా రవితేజ పక్కన హీరోయిన్ గా అలాగే వదినగా నటించింది శ్రుతి. ఈ అమ్మడు ప్రస్తుతం బిజీ హీరోయిన్ గా గడిపేస్తోంది. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తున్న సలార్ 2 సినిమాలో చేస్తోంది ఈ బ్యూటీ.

# డయబెటిస్ రోగులకు ఈ నీరు అమృతం..



ప్రపంచవ్యాప్తంగా డయాబెటిస్ వ్యాధి పెను ప్రమాదకరంగా మారుతోంది.. ప్రస్తుత కాలంలో ముధుమేహం కేసులు భారీగా పెరుగుతున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. రక్తంలో చక్కెర (గ్లూకోజ్) స్థాయి పెరగడం వల్ల డయాబెటిస్ వస్తుంది.. డయాబెటిస్‌ను సకాలంలో నియంత్రించకపోతే.. ఇది గుండె జబ్బులు, స్ట్రోక్, కిడ్నీల వ్యాధి, కళ్ల సమస్యలు వంటి అనేక తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. ఇది ఒకసారి వ్యాపిస్తే.. జీవితాంతం పీడిస్తూనే ఉంటుంది.. దీని నియంత్రణకు ఇప్పటివరకు సరైన ఔషధాలంటూ ఏవీ రాలేదు.. అయితే దీనిగురించి పెద్దగా భయపడాల్సిన పనిలేదని.. బ్లడ్ షుగర్ నియంత్రణ కోసం చర్యలు తీసుకోవడం ద్వారా దీనిని అదుపులో ఉంచుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు.అయితే.. మధుమేహం నియంత్రణకు మసాలా దినుసులు ఔషధంగా పనిచేస్తాయి.. అలాంటి సుగంధ ద్రవ్యాలలో మెంతులు ఒకటి.. ఇవి ఆహారం రుచిని పెంచడంతో ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి.. ఇవి డయాబెటిస్ బాధితులకు వరం లాంటివని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అయితే మెంతుల టీ లేదా మెంతి నీళ్ళు తాగడం ద్వారా మధుమేహం అదుపులో ఉంటుందని పేర్కొంటున్నారు.మధుమేహ వ్యాధిగ్రస్తులు రోజూ మెంతి నీటిని తీసుకోవడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవచ్చు. మెంతులు ప్రోబయోటిక్ లక్షణాలను కలిగి ఉంటాయి. దీని వినియోగం వల్ల శరీరంలో మంచి కొలెస్ట్రాల్ పెరిగి చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది.మెంతికూర లేదా మెంతులలో సోడియం, జింక్, ఫాస్పరస్, ఫోలిక్ యాసిడ్, ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్లు ఎ, బి, సి వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. అంతేకాకుండా, ఫైబర్, ప్రోటీన్, స్టార్చ్, చక్కెర, ఫాస్ఫారిక్ యాసిడ్ వంటి పోషకాలు ఇందులో పుష్కలంగా లభిస్తాయి. ఇవి రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి..మెంతి గింజల నీటిని తయారు చేయడానికి, ముందుగా మెంతి గింజలను ఒక గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టండి. తర్వాత ఆ నీటిని వడపోసి మరుసటి రోజు ఉదయం తాగాలి.మెంతి టీ కూడా తయారు చేసి తాగవచ్చు. దీనికోసం నీటిలో మెంతులను మరిగించి ఆ తర్వాత వడగట్టి తాగాలి.. దీనిలో రుచి కోసం నిమ్మరసాన్ని కలుపుకోవచ్చు..ఈ నీటిని ఉదయాన్నే తాగడం మంచిది.. దీనివల్ల షుగర్ అదుపులో ఉంటుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

# బెల్లీ ఫ్యాట్‌కు ఛూమంత్రం..



భారతదేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా ప్రజలు అధిక బరువు, బెల్లీ ఫ్యాట్ తో ఇబ్బంది పడుతున్నారు.. ఊబకాయం అనేది ఒక వ్యాధి కాదు, కానీ ఇది అనేక వ్యాధులకు మూలంగా పరిగణిస్తారు. ఈ పరిస్థితిని వీలైనంత వరకు నియంత్రించాలి. బొడ్డు కొవ్వు పెరగడం వల్ల, రక్తంలో చెడు కొలెస్ట్రాల్ పెరగడం మొదలవుతుంది. అప్పుడు అధిక రక్తపోటు, మధుమేహం, గుండెపోటు, ట్రిపుల్ నాళాల వ్యాధి, కరోనరీ ఆర్టరీ వ్యాధి కి దారితీస్తుంది. ఇది ఒక్కోసారి ప్రాణాంతకం కూడా కావచ్చు. మీకు స్లిమ్ ఫిగర్ కావాలంటే కొన్ని అలవాట్లను వదులుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. పొట్ట, నడుము కొవ్వు పెరుగుదల శరీరం మొత్తం ఆకృతిపై చెడు ప్రభావాన్ని చూపుతుంది.. అందుకే.. మీరు కొన్ని చెడు అలవాట్లను వదులుకుంటే స్లిమ్ గా మారవచ్చు..వైద్యుల ప్రకారం.. మన చెడు అలవాట్ల వల్ల బరువు పెరుగుతుంది.. ఇంకా బొడ్డు కొవ్వును నియంత్రించడం కష్టంగా మారుతుందనే వాస్తవాన్ని మనం తరచుగా విస్మరిస్తాము.. అందుకే ముందే జాగ్రత్తులు తీసుకోవాలి..నిత్యం 8 నుంచి 10 గంటల పాటు ఆఫీసులో కూర్చొని పని చేసేవారిలో లేదా రోజంతా ఇంట్లోనే ఉండేవారిలో పొట్ట, నడుము కొవ్వు క్రమంగా పెరగడం ప్రారంభమవుతుంది. మీరు శారీరక శ్రమను పెంచుకోకపోతే, ఊబకాయం పెరగడం ప్రారంభమవుతుంది. దీన్ని నివారించాలంటే మార్నింగ్ వాక్, రోజులో వీలైనంత ఎక్కువగా నడవడం, జిమ్ లో చెమటోడ్చడం, మెట్లు ఎక్కడం వంటి చర్యలు తీసుకోవాలి..

**నూనె ఆహారం..**ఆయిల్ ఫుడ్ తినే ట్రెండ్ భారతదేశంలో చాలా ఎక్కువగా ఉంది. ఇది రుచిగా ఉన్నప్పటికీ, ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలిగిస్తుంది. అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం ఇలా మూడు పూటలా నూనెతో కూడిన ఆహారాన్ని తీసుకునే వారి పొట్టలో కొవ్వు వేగంగా పెరుగుతుంది. కాబట్టి వీలైనంత వరకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలి.

**మద్యం తాగడం..** ఆల్కహాల్ మన ఆరోగ్యానికి శత్రువు అని అందరికీ తెలుసు.. కానీ ఎవ్వరూ ఈ వ్యసనం నుంచి బయటపడరు.. ఇది అనేక రకాలుగా ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది.. ఒక సమస్య ఏమిటంటే, ఆల్కహాల్ శరీరంలో ఉండే చక్కెరను విచ్ఛిన్నం చేస్తుంది.. దానిని కొవ్వుగా మారుస్తుంది. దీని వల్ల బెల్లీ ఫ్యాట్ పెరుగుతుంది..

# మీ పాదాలలో నొప్పి వస్తుందా?



చాలా మంది బిజినెస్‌లు, ఇతర ఉద్యోగాలు నిలబడి పనులు చేసేవి ఉండటం మనం చూస్తూనే ఉంటాము. వృత్తి వల్ల నిరంతరం నిలబడి పని చేయడం వల్ల ఇబ్బందులు వస్తాయి. దీంతో కాళ్ల నొప్పులు, నడుము ఒత్తిడి వంటి పలు సమస్యలు వస్తాయి. చాలా మంది కాలు నొప్పిని తీవ్రమైన వ్యాధిగా పరిగణించరు. ఎక్కువ సేపు నిలబడి పని చేస్తే శరీరంలో సంక్లిష్ట వ్యాధులు గూడు కట్టుకుంటాయి. ఈ కాలునొప్పిలో ఏ వ్యాధి సంభవిస్తుందో తెలుసా?నిరంతరం నిలబడి పని చేయడం వల్ల వెన్నెముకపై చాలా ఒత్తిడి పడుతుంది. ఈ సందర్భంలో కటి వెన్నెముకలో దీర్ఘకాలిక నొప్పి ఉన్నట్లు చూడవచ్చు. ఆ నొప్పి క్రమంగా కాలికి వ్యాపించవచ్చు.నిరంతరం నిలబడి పని చేయడం వల్ల అరికాళ్ల నరాలపై ఒత్తిడి పడుతుంది. మంచి బూట్లు ధరించకపోవడం వల్ల ఈ సమస్య తీవ్రమవుతుంది. పాదంలోని వంపుని పాదాల వంపు అంటారు. ఎల్లవేళలా నిలబడే వారు ఆ వంపుపై ఒత్తిడి ఏర్పడుతుంటుంది. ఫలితంగా, పాదంలో నరాలపై ఒత్తిడి పడటం వల్ల దీర్ఘకాలిక నొప్పి ప్రారంభమవుతుంది. ఎక్కువ సేపు నిలబడి పని చేస్తే వెరికోస్ వెయిన్స్ కూడా రావచ్చు. కాలి ధమనులలోని వాల్వ్ నిరుపయోగంగా మారుతుంది. ఫలితంగా, రక్తం లెగ్ సిరల్లో చేరడం ప్రారంభమవుతుంది. అప్పుడు సిర ఉబ్బుతుంది. దీనినే వెరికోస్ వెయిన్స్ అంటారు. కొన్నిసార్లు తీవ్రమైన నొప్పితో పాటు కాలు ఉబ్బడం ప్రారంభించే విధంగా సిరలు నిరోధించబడతాయి. తుంటి అనగా తొడ వెనుక భాగపు నరములు మనిషి నడుము నుండి పాదాల వరకు ఉంటాయి. నిలబడి పని చేయడం కూడా ఈ నరాల మీద ఒత్తిడి పడుతుంది. కండరాలు బిగుతుగా మారినప్పుడు నొప్పి వస్తుంది. స్ట్రెచింగ్ వ్యాయామాల వల్ల ఈ సమస్యల నుంచి బయటపడవచ్చు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..